క్లుప్తంగా

నియామకం



మంగపేట: జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా కన్వీనర్‌గా మంగపేటకు చెందిన ఆళ్ల రాణిని నియమిస్తు ఆ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డపల్లి రఘుపతి నియామకం పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం జిల్లా కన్వీనర్ తోటకూరి శ్రీకాంత్, నాయకులు నాగేశ్వర్ రావు, నవీన్, గోష్కుల లక్ష్మి, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

దారెల్లితల్లికి తిరుగువారం



వాజేడు: మండల పరిధిలోని మొరుమూరు గ్రామంలో గత వారం దారెల్లితల్లి జాతరను నిర్వహించారు. అందులో భాగంగా గురువారం తిరుగువారం కార్యక్రమాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు గుడి వద్ద అమ్మవారిని అలంకరించి మొక్కులు సమర్పించుకున్నారు.

మహిళ అదృశ్యం



చిన్నక్క

వెంకటాపురం(ఎం): మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన గడల చిన్నక్క (40) అనే మహిళ అదృశ్యమైనట్లు ఎస్సై తాజుద్దీన్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 20న చిన్నక్క మహాముత్తారంలోని అమె అన్నవాళ్ల ఇంటికి వెళ్తున్న అని ఇంట్లో చెప్పి లక్ష్మీదేవిపేటలో ఆటో ఎక్కి వెళ్లినట్లు తెలిపారు. కాగా బంధువుల ఇంటికి చేరకపోండంతో కుటుంబసభ్యులు తెలిసిన చోట్ల వెతికిన ఫలితం లేదు. దీంతో పోలీస్‌స్టేషన్‌లో చిన్నక్క కుమారుడు శివసాగర్ గురువారం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

వాహనాల తనిఖీ



వాజేడు: వాజేడులోని 163 నంబర్ జాతీయ రహదారిపై గురువారం ఎస్సై రేఖఅశోక్ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలను నిర్వహించారు. మండల పరిధిలోని పూసూరు గోదావరి బ్రిడ్జిపై సివిల్, సీఆర్‌పీఎఫ్ పోలీసులతో కలిసి వాహనాలను తనిఖీ చేపట్టారు. రోడ్లపై నుంచి వచ్చి వెళ్లే ప్రతీ వాహనాన్ని ఆపి సోదాలు చేశారు. ప్రయాణికుల బ్యాగులను సోదాలు చేశారు. వాహన పత్రాలను, డ్రైవింగ్ లైసెన్స్‌లను పరిశీలించారు. పత్రాలు లేకుండా వాహనాలను నడిపితే చట్ట పరమైన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు.

ఆర్థిక సాయం



ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ఆకులవారిఘణపురం ప్రాంతానికి చెందిన బుర్రి ఎల్లమ్మ ఇటీవల మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబానికి ఎంపీటీసీ సభ్యురాలు గుడ్ల శ్రీలత దేవేందర్ రూ.6,600 గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ సభ్యులు సారయ్య, రాజేందర్, సమ్మయ్య, రఘు, సతీష్, నాగరాజు, రాజు, హరీష్, మురళి, వెంకన్న, బలరాం, నవీన్, గంగరాజు, శ్రీను, నర్సయ్య పాల్గొన్నారు.

వాజేడులో..



వాజేడు: మండల కేంద్రానికి చెందిన రేగ చంద్రయ్య(55) అనారోగ్యంతో బుధవారం సాయంత్రం మృతి చెందాడు. పేద కుటుంబానికి చెందిన వ్యక్తి మృతి కావడంతో దాహన సంస్కారాలకు బీఆర్‌ఎస్ పార్టీ భద్రాచలం డివిజన్ నాయకులు బోదెబోయిన బుచ్చయ్య ఆధ్వర్యంలో గురువారం రూ.5000 అందజేశారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రామ కృష్ణారెడ్డి, యల్లయ్య, సాంబశివ రావు ఉన్నారు.



ఏటూరునాగారం: నివాళులర్పిస్తున్న పీవో అంకిత్, తదితరులు



ములుగు: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ..



మంగపేటలో..



ములుగు: విద్యాశాఖ ఆధ్వర్యంలో..

అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

ఏటూరునాగారం: తెలంగాణ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం తెలంగాణ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ కార్యాలయం ఆవరణలోని కొమురం భీం విగ్రహానికి పీఓ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి, మాట్లాడారు. అమరవీరులకు గౌరవ సూచకంగా, తెలంగాణ అభివృద్ధి, శ్రేయస్సు కోసం తమ జీవితాలను త్యాగం చేసిన దార్శనికులు, నాయకులు, పౌరులను స్మరించుకోవాలన్నారు. వారి ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఓ(జనరల్) వసంతరావు, డీడీ పోచం, ఏఓ దామోదరస్వామి, ఎస్ఓ రాజ్‌కుమార్, పీహెచ్ఓ రమణ, పీఏఓ భారతి, ఏఏఓ సంతోష్, జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, మేనేజర్లు శ్రీనివాస్, నర్సింగ్, డీఎస్ఓ లాల్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన వీరులకు మనందరం రుణపడి ఉంటామని రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో తెలంగాణ అమరవీరుల సంస్మరణ సభ కార్యక్రమాన్ని దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బుచ్చయ్య హాజరై నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, ఎంపీడీఓ కుమార్, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎందరో త్యాగధనులతోనే స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని ఎంపీపీ అంతటి విజయ అన్నారు. గురువారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలో తెలంగాణ పాటలు పాడుతూ ర్యాలీలు నిర్వహించి అమరవీరులకు జోహార్లు తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తులను పంపిణీ చేశారు. ఎంపీపీ అంతటి విజయ, తహసీల్దార్ వీరస్వామి, సర్పంచ్ రామ్మూర్తి, ఎంపీడీఓ కుమార్, పంచాయతీ కార్యదర్శి అశోక్, వార్డు సభ్యులు రామగోని అశ్విని ప్రమోద్, రంజిత్, మల్లమ్మ, మానస, కోఆప్షన్ సభ్యులు కాతా యాదగిరి, జీపీ సిబ్బంది రవీందర్, వెంకన్న, లక్ష్మినారాయణ, దయాకర్ పాల్గొన్నారు.

ఎస్ఎస్ తాడ్వాయి: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరవీరులు చేసిన త్యాగాలు వెలకట్టలేనివని ఎంపీపీ గొంది వాణిశ్రీ అన్నారు. గురువారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరుల సంస్మరణ దినోత్సవాన్ని మండల పరిషత్ కార్యక్రమంలో నిర్వహించారు. ఎంపీపీ వాణిశ్రీ, ఎంపీడీఓ సత్యాంజనేయ ప్రసాద్, తహసీల్దార్ శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరై అమరవీరులను స్మరించుకొని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అధ్వర్యంలో..

మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, ఉప సర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, నాయకులు ఉన్నారు.

వాజేడు: తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి ప్రాణాలను త్యాగం చేసిన అమరుల త్యాగాలు మరువలేనివని తహసీల్దార్ సయ్యద్ సర్వర్ అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో అమర వీరులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ, ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు, ఉద్యోగులు ఉన్నారు.



ఏటూరునాగారం: ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం

వెంకటాపురం(ఎం): అమరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఎంపీపీ బుర్ర రజిత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ మమత, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): మండలంలో ఘనంగా తెలంగాణ అమరవీరుల సంస్మరన దినోత్సవ వేడుకలను గురువారం మండల పరిషత్ కార్యాయలంతో పాటు మండలంలోని అన్ని పంచాయతీల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరులను స్మరించుకుంటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంటి నాగరాజు, ఎంపీడీఓ అడ్డూరి బాబు, ఎంపీటీసీ కొండపర్తి సీతదేవి, సర్పంచ్‌లు పూనెం శ్రీదేవి, పూజారి ఆదిలక్ష్మి, ఏపీఓ భవాని తదితరులు ఉన్నారు.

కన్నాయిగూడెం: మండల పరిధిలోని ముప్పనపల్లిలో బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు నరెడ్ల అశోక్ ఆధ్వర్యంలో గురువారం అమరవీరుల సంస్మరన దినోత్సవ వేడుకలను నిర్వహించారు. గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.



ఎస్ఎస్ తాడ్వాయిలో..

మంగపేట: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కర్నాటి శ్రీధర్ ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరులకు కార్యాలయ అధికారులు, సిబ్బంది గురువారం రెండు నిమిసాలు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మంగపేట ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ తోట రమేష్, వైస్ చైర్మన్ కాడబోయిన నరెందర్, కార్యాలయ సూపరింటెండెంట్ ఆలేటి సుదర్శన్, సీనియర్ అసిస్టెంట్ దేవా నాగేందర్, జూనియర్ అసిస్టెంట్ సఫియా సుల్తానా, టైపిస్టు రమేష్ ఉన్నారు.



వెంకటాపురం(ఎం)లో..



కన్నాయిగూడెంలో..



వెంకటాపురం(కె)లో..



వాజేడులో..

‘దశాబ్ది’ పేరుతో ప్రజాధనం వృథా

ఎస్ఎస్‌తాడ్వాయి: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రభుత్వం ప్రజాధనాన్ని వృథా చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు నిరసనగా కాంగ్రెస్ నాయకులు జాతీయ రహదారిపై గురువారం ధర్నా చేపట్టుతున్న నేపథ్యంలో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ.. ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రశ్నించిందుకు ధర్నా చేస్తుంటే అరెస్టులు చేయడం సరికాదన్నారు. పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, మాజీ చైర్మన్ సాంబయ్య, వైస్ ఎంపీపీ పాక కాంత, ఎంపీటీసీలు సుమలత, జయమ్మ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతి, సర్పంచ్‌లు సునీల్‌దొర, నరిసింహస్వామి, రేగ కల్యాణి, మౌనిక, జనాకి, నాయకుడు లచ్చుపటేల్, మహిళ కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోలెబోయిన సృజన, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజేందర్, డైరెక్టర్లు యానాల సిద్ధిరెడ్డి, మల్లయ్య, రమేష్, లింగయ్య, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షుడు చర్ప రవీందర్ పాల్గొన్నారు.

ఏటూరునాగారం: బీఆర్‌ఎస్ పార్టీ ప్రజలను మోసం చేస్తూ దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజా ధనాన్ని వృథా చేస్తోందని పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాలు పేరుతో ప్రభుత్వం చేస్తున్న దగాపై నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటమట రఘు, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు సిరాజ్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి గౌస్, సరికొప్పుల శ్రీనివాస్‌లను అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం అప్రజాస్వామికం అని అన్నారు. అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సీనియర్ నాయకులు ఖలీల్ ఖాన్, అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, జిల్లా మహిళా నాయకురాలు కట్కూరి రాధిక, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జోంగిరి మధుబాబు, టౌన్ అధ్యక్షుడు ఎండీ సులేమాన్, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు సర్వఅక్షిత్, జిల్లా యూత్, కుదురుపాక శ్రీనివాస్, వసంత శ్రీనివాస్, బండారు లక్కీ, నవీన్, ఈసం జనార్దన్, లక్ష్మయ్య, రాంబాబు, రమేష్, మాధవ్ పాల్గొన్నారు.

మంగపేట: దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తుందని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గంపోనిగూడెం వద్ద ఏటూరునాగారం -బూర్గంపాడు ప్రధాన రోడ్డుపై గంటన్నర పాటు బైటాయించి రాస్తారోకో నిర్వహించి గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆపార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. దశాబ్ది ఉత్సవాలు ఎందుకోసం, ఎవరికోసం నిర్వహించారని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. ఉత్సవాల పేరుతో అధికారుల ద్వారా ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యాంబాబు, చాద మల్లయ్య, యానయ్య, భగవాన్‌రెడ్డి, సమ్మయ్య, యాదగిరి పాల్గొన్నారు.



మంగపేట: ప్రధాన రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఏటూరునాగారం: అరెస్టయిన నాయకులు



ఎస్ ఎస్‌తాడ్వాయిలో..

‘గిరి వికాస్’తో ఆర్థికాభివృద్ధి

టేకుమట్ల(రేగొండ): గిరి వికాస్‌తో గిరిజనులో ఆర్థిక అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం రేగొండ మండలంలోని రామన్నగూడెంతండాలో గిరివికాస్ పథకంలో మంజూరైన బోరు బావులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజనుల వలసల నివారరణతో పాటు, ఆర్థికాభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గిరి వికాస పథకాన్ని ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ఈ పథకంలో భూమి ఉన్న రైతుకు వ్యవసాయ సాగు నీరందించే లక్ష్యంతో బోరు బావులను వేపిస్తూ, విద్యుత్ మోటార్లను సైతం ఉచితంగా అందిస్తున్నారని అన్నారు. ఈ పథకం ద్వారా గ్రామంలో 17 బోర్లు మంజూరైనట్లు తెలిపారు. గిరిజనుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందని అన్నారు. వర్షాలు కురిసే సమయం ఆసన్నమైంది కావున త్వరిగగతిన పూర్తి స్థాయిలో బోర్లు వేపించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీరవి, జెడ్పీటీసీ సాయిని విజయముత్యం, ఎంపీడీఓ సురేందర్, ఎంపీఓ రాంప్రసాద్‌రావు, కోఆప్షన్ సభ్యులు రహీమోద్దిన్, స్థానిక సర్పంచ్ బిక్యా నాయక్, ఎంపీటీసీ వెంకన్న, జూబ్లీనగర్ సర్పంచ్ జంగిటి నరేష్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, టౌన్ అధ్యక్షులు కొలెపాక భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



బోరు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

పరామర్శ

మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి మాజీ సర్పంచ్ సంపెల్లి రాజేశ్వర్‌రావు ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గురువారం పరామర్శించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, జెడ్పీటీసీ జోరుక సదయ్య, ఎంపీపీ యార సుజాతసంజీవ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి తదితరులు ఉన్నారు.

పోలీసుల దాడులు

పలిమెల: మండలంలోని పంకెనలో గుడుంబా స్థావరాలపై పోలీసులు చేసినట్లు పలిమెల ఎస్సై-2 శివకుమార్ గురువారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. గుండుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి 800 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈమేరకు నిందితులపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

దివ్యాంగులకు పెన్షన్ పెంచాలి

మల్హర్: ప్రభుత్వం అందిస్తున్న దివ్యాంగుల పెన్షన్‌ను పెంచాలని డిమాండ్ చేస్తూ జిల్లా దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మాచెర్ల వంశీకృష్ణ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ ఆధ్వర్యంలో మండలంలోని తాడిచర్ల తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో దివ్యాంగులు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ.. పెన్షన్ రూ.6వేలకు పెంచడంతో పాటు డబుల్ బెడ్‌రూం, 3 ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న వంశీకృష్ణ

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



షాపును తనిఖీ చేస్తున్న ఏఓ కల్యాణి

వెంకటాపురం(ఎం): విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే వ్యాపారులపై చర్యలు తప్పవని బండల వ్యవసాయ అధికారిణి మేరుగు కల్యాణి హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్స్ షాపులను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేసి రసీదులను తీసుకోవాలన్నారు. ఎమ్మార్పీ కంటే ఎక్కువ తీసుకుంటే రైతులు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

వెంకటాపురం(ఎం): రానున్న శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆ పార్టీ మండలాధ్యక్షుడు భూక్యా జవహర్ లాల్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని నల్లగుంటలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ 9 ఏళ్ల పాలన గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో కూడా కాషాయ జెండా ఎగురవేస్తేనే ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గువ్వ శరత్, తంగెళ్లపల్లి శ్రీధర్, కిరణ్, శ్రీను, రమేష్, రూప్‌సింగ్, రాజు, సమ్మయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో నాయకులు

క్షుద్రపూజల కలకలం

గృహ నిర్మాణ ప్రదేశంలో ఘటన

ఏటూరునాగారం: మండలంలో కోయగూడ ఎల్లాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని లంబాడీతండా గ్రామంలో బోట పోసాని నూతనంగా గృహాన్ని నిర్మించుకుంటుంది. స్లాబ్ సెంట్రింగ్ పనులు జరుగుతున్నాయి. కాగా, గురువారం ఉదయం గుర్తు తెలియని దుండగులు భవన నిర్మాణం వద్ద వద్ద గొర్రె తలను కోసి, నిమ్మకాయలు, కుంకుమ, పసుపుతో క్షుద్రపూజలు చేశారు. ఈ సందర్భంగా బాధితురాలు పోసాని మాట్లాడుతూ.. తను కాయకష్టం చేసి పైస పైస కూడబెట్టి భవనం నిర్మించుకుంటుంటే తనపై గిట్టని వారు ఇలా చేయడం బాధాకరం అన్నారు. తనకు భర్త కూడా లేరని, నిరుపేద కుటుంబంలో జీవిస్తున్నారన్నారు. కూలీ పని చేసుకొని బతికే తనలాంటివారిపై ఇలాంటి క్షుద్రపూజలు చేయడం ఏమిటని కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈవిషయాన్ని గ్రామస్తులు పోలీసులకు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందజేశారు. ఓ పేదింటి అభాగ్యురాలిపై ఇలా క్షుద్రపూజలు చేయడం ఏమిటని గ్రామస్తులు మండిపడుతున్నారు.



గొర్రె తల, నిమ్మకాయలతో చేసిన క్షుద్రపూజలు